www.prajasakti.com

ప్రజాశక్తి

ఆదివారం 12 జనవరి 2025

కలెక్టరేట్‌లో ఘనంగా వడ్డే ఓబన్న జయంతి

ప్రజాశక్తి రాజామహేంద్రవరం రూరల్

రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు జిల్లా కలెక్టరేట్‌లో వడ్డే ఓబన్న 217వ జయంతి వేడుకలను శనివారం బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినట్లు జిల్లా రెవెన్యూ అధికారి టి.సీతారామమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ కాలంలో గ్రామీణుల శ్రమ, వారిపై బ్రిటిష్ నిరంకుశ వైఖరి, అధికంగా పన్నుల వసూళ్లపై బాధితుల పక్షాన నిలబడి ఎదురొడ్డి పోరాడిన ంచార జాతుల కుటుంబానికి చెందిన వీరుడు వడ్డే ఓబన్న అన్నారు. దేశ స్వాతంత్ర్య సమరంలో ఎందరో వారి ప్రాణాలను ఎదురొడ్డి నిలిచిన వారు చరిత్రలో తెలియని ఎందరో ఉన్నారని అటువంటి వారిలో ఓబన్న ఒకరన్నారు. బిసి సంక్షేమ అధికారి బి.శశాంక, గిరిజన సంక్షేమ అధికారి కెఎన్.జ్యోతి పాల్గొన్నారు.

పండుగ వినోదం భారం..

- చుక్కల్లో సినిమా టిక్కెట్ల ధరలు
- యాజమాన్యాల 'బ్లాక్' దందా
- సామాన్య ప్రేక్షకుని జేబులు గుల్ల
- అధికారుల ఉదాసీన వైఖరి

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

సంక్రాంతి పండుగ వచ్చింది. అధిక ధరలకు వినోదాన్ని కొనుక్కోవాల్సి వస్తోంది. అన్ని వర్గాల ప్రజలను అలరించే సినిమా ఇప్పుడు సగటు ప్రేక్షకులకు బహు భారంగా మారింది. టిక్కెట్ల ధరలు చుక్కల్ని తాకుతుండడంతో జేబులు గుల్లవుతున్నాయి. యాజమాన్యాలు యథేచ్ఛగా 'బ్లాక్' టిక్కెట్ల దందా కొనసాగిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు తరచూ వినిపిస్తున్నాయి.

ఉమ్మడి జిల్లావ్యాప్తంగా సుమారు 140 సినిమా థియేటర్లు ఉన్నాయి. కొన్ని ప్రాంతాల్లో అనుశ్రీ, సురేష్ ప్రొడక్షన్స్ యాజమాన్యాలు కొన్ని థియేటర్లను లీజుకు తీసుకుని నిర్వహిస్తున్నాయి. సామాన్య, మధ్య తరగతి ప్రేక్షకులకు సినిమా భారంగా మారిందనే చెప్పవచ్చు. కొత్త సినిమా విడుదలయిందంటే జేబులు ఖాళీ అయ్యే పరిస్థితులు నెలకొన్నాయి. ప్రస్తుతం సంక్రాంతి పండుగ నేపథ్యంలో అనేక మంది సెలవులపై ఆయా ఊళ్ళు వెళుతుంటారు. బంధువులు, స్నేహితులు, శ్రేయోభిలాషులను కలుస్తారు. ఈ సందర్భంలో సినిమాలను చూసేందుకు ఆసక్తి చూపుతారు. దీంతో యాజమాన్యాలు వారి అవసరాలను ఆసరాగా చేసుకుంటూ టిక్కెట్లను యథేచ్ఛగా అధిక ధరలకు అమ్ముతున్నారు. రూ.100 అమ్మే ఒక్కో టిక్కెట్ ధర రూ.250 నుంచి రూ.350 కూడా కౌంటర్ల వద్దే విక్రయిస్తున్నారు. మల్టీ ఫ్లెక్స్, ఐనాక్స్ వంటి పెద్ద పెద్ద థియేటర్లలో సినిమాలు చూడాలంటే సామాన్య ప్రజలకు అందని ద్రాక్ష మాదిరిగానే ఉంటున్నాయి.

సీజన్, సినిమాకొక ధర

సినిమాను, హీరో, సీజన్ డిమాండ్‌ను బట్టి టిక్కెట్ల ధరలను పెంచుతున్నారు. బ్లాక్ టిక్కెట్ ధరలు మరింత పెంచుతున్నారు. ఇటీవల విడుదలైన అగ్ర హీరోల సినిమా టిక్కెట్ల ధరలు ఏకంగా రూ.300, రూ.500కు విక్రయిస్తున్నారు. బ్లాక్‌లో అయితే రూ.600 నుంచి రూ.8000పై మాటే. మామూలు సినిమాలైతే రూ.300 వరకూ అమ్ముతున్నారు. వారాంతాలు, పండుగ సీజన్లలో ఒక కుటుంబం సినిమాకు కనీసం రూ.2 వేలు ఖర్చు చేయాల్సి వస్తోందంటూ కొందరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవలే విడుదలైన పుష్ప-2 సినిమాకు బెనిఫిట్ షో పేరుతో ఒక్కో టిక్కెట్‌ను రూ.1000 నుంచి రూ.1200కి విక్రయించారు. అభిమానం పేరుతో సామాన్య ప్రేక్షకులు సైతం ఈ షో టికెట్లను కొనుగోలు చేసి సినిమాలను చూస్తుండడం గమనార్హం. రెండు రోజుల క్రితం విడుదలైన గేమ్ చేంజర్ సినిమాకు కూడా ఫ్యాన్స్ పేరుతో రూ.1000 పైనే టిక్కెట్టు ధర వసూలు చేశారు. మొదటి వారం రోజులు రూ.300 వరకు టిక్కెట్ కౌంటర్లలోనే విక్రయిస్తున్నారు. వారం తర్వాత రూ.250కి టిక్కెట్ ధర ఉంటుందని పలు థియేటర్ల యజమానులు తెలిపారు.

అధికారికంగానే 'బ్లాక్' దందా

పండుగలు, సెలవులు,వారంతాలు వంటి ప్రత్యేక రోజుల్లో బ్లాక్ టిక్కెట్ల ధరల విక్రయం విచ్చలవిడిగా సాగుతోంది. థియేటర్ల ప్రాంగణంలోనే ఈ దందా జరుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. థియేటర్ల సిబ్బందే టిక్కెట్లను అధిక ధరలకు అమ్ముతున్నా పోలీసులు కూడా పట్టనట్లు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. దీనిపై పలు చోట్ల అదేమని ప్రశ్నిస్తున్నా ప్రేక్షకులకు చేదు అనుభవం ఎదురవుతోంది.

ఆన్‌లైన్‌లోనూ అదే తీరు

థియేటర్లలో మాదిరిగానే ఆన్‌లైన్ లోనూ రెండు రకాలుగా టిక్కెట్లను అమ్ముతున్నారు. ఫస్ట్ క్లాస్ రూ.250, సెకండ్ క్లాస్ రూ.200 గా విక్రయాలు సాగిస్తున్నారు. ఆయా థియేటర్లను బట్టి వీటి ధరలు పెరుగుతాయి. 50 శాతం టిక్కెట్లను మాత్రమే ఆన్‌లైన్‌లో అమ్మకానికి పెడతారు. మిగిలినవి కౌంటర్‌లో విక్రయించాలి. ఆన్‌లైన్‌లో బుక్ చేసుకునే ప్రేక్షకుడి ఫోటో టిక్కెట్‌పై నిబంధనల ప్రకారం ముద్రించాల్సి ఉంటుంది. ఎక్కడా ఇది అమలు కావడం లేదు. ఒకే వ్యక్తి పేరుతో నాలుగు టిక్కెట్ల వరకూ బుక్ చేస్తున్నారు. అలా బుక్ చేసిన టిక్కెట్లను బ్లాక్‌లో అమ్మకాల జరుపుతున్నారు.

తిను బండారాలు, పార్కింగ్ కు అధిక వసూళ్లు

థియేటర్లలో నిబంధనలకు విరుద్ధంగా పార్కింగ్‌కు అదనపు వసూళ్లకు పాల్పడుతున్నారు. జిఒ నెంబర్ 63 ప్రకారం పార్కింగ్‌కు ఎటువంటి రుసుమూ వసూలు చేయరాదని నిబంధనలు ఉన్నాయి. కానీ బైకుకు రూ.20, కారుకు రూ.40 నుంచి రూ.50 వరకూ వసూలు చేస్తున్నారు. తిను బండారాలదీ అదే పరిస్థితి. కూల్ డ్రింక్స్, పాప్ కార్న్, సమోసా, కూల్ కేక్, టీ, కాఫీ, వంటి ధరలు అధిక ధరలకే విక్రయిస్తున్నారు. కాకినాడ, రాజమహేంద్రవరం వంటి ప్రాంతాల్లో పెద్ద థియేటర్లలో రెండు సమోసాలు రూ.100, పాప్ కార్న్ రూ.150, టీ, కాఫీల ధరలు రూ.50 వరకూ విక్రయిస్తున్నారు. ఈ దోపిడీపై సంబంధిత అధికారులు పట్టనట్లు వ్యవహరిస్తుండడం శోచనీయం.

భోగి మంటల్లో విద్యుత్ బిల్లుల దహనం

భారాల మోతపై సిపిఎం పిలుపు

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం ప్రతినిధి

నూతన సంవత్సరంలో పండగ సమయంలో ప్రజలు పండుగలు జరుపుకోవాలా లేక ప్రభుత్వం వేసిన విద్యుత్ భారాలను భరించాలా తెలియక ప్రజలు అయోమయ స్థితిలో ఉన్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి టి.అరుణ్ అన్నారు. ఈ నెల 13న జరుపుకోబోయే భోగి పండుగ మంటల్లో పాత సామాన్లు పడేస్తూ కొత్త సంవత్సరానికి ఎలా నాంది పలుకుతున్నామో ఈ అదనపు కరెంట్ ఛార్జిల బిల్లును వ్యతిరేకిస్తూ భోగి మంటల్లో కాల్చి వేయాలని ఆయన పిలుపు ఇచ్చారు. స్థానిక శ్యామల సెంటర్ వద్ద పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడారు. ప్రజలపై కూటమి ప్రభుత్వం ఏ రకంగా విద్యుత్ భారాలు మోపిందో వివరించారు. ఒక ఇంటికి డిసెంబర్ నెలలో కాల్చిన కరెంట్‌కు జనవరి నెలలో వచ్చిన బిల్లు రూ.1,125, కరెంట్ బిల్లు వస్తే దానిలో 163 యూనిట్లు వాడితే ఎనర్జీ ఛార్జి, ఫిక్స్ ఛార్జి అన్నీ కలిపి రూ.800 కాగా అదనంగా రూ.417 రాష్ట్ర ప్రభుత్వం సర్దుబాటు ఛార్జీల పేరుతో ప్రజల నెత్తిన భారం మోపుతోందని తెలిపారు. 2019, 2020, 2021లో వాడిన యూనిట్లకు కరెంట్ బిల్లు చెల్లించారని, కానీ ఆ యూనిట్లకు అదనంగా ఇప్పుడు యూనిట్‌కు 60 పైసల చొప్పున సర్దుబాటు ఛార్జీ 1,2,3 అని చెప్పి ఈ నెలలో రు.420 అదనపు భారం వేశారని తెలిపారు. అసలు కరెంట్ బిల్లు రు.800కు అదనంగా సర్దుబాటు ఛార్జిల పేరుతో రు.417 పండగ పూట ప్రజల నెత్తిన భారం మోపారని విమర్శించారు. వైసిపి హయాంలో ఇలానే సర్దుబాటు ఛార్జీలతో భారాలు మోపితే చంద్రబాబు, పవన్ కళ్యాణ్, బిజెపి నాయకులు నాడు ప్రతిపక్షంలో ఉన్నపుడు ఎన్నికల ప్రచారంలో బాదుడే బాదుడు అని చెప్పి ప్రచారం చేశారని తెలిపారు. వైఎస్.జగన్ 8 సార్లు కరెంట్ ఛార్జీలు పెంచాడని, తాము అధికారంలోకి వస్తే ఛార్జీలు తగ్గిస్తామని స్పష్టంగా హామీ ఇచ్చారని గుర్తు చేశారు. కానీ ప్రస్తుతం సర్దుబాటు ఛార్జీల పేరుతో 1, 2, 3 అని చెప్పి జనంపై భారాల మోత మోగిస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.పవన్, జిల్లా కమిటీ సభ్యులు ఐ.సుబ్రహ్మణ్యం, నగర కమిటీ సభ్యులు వి.రాంబాబు, పార్టీ సీనియర్ నాయకులు పోలిన వెంకటేశ్వరావు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

నర్సరీ అసోసియేషన్ కార్యాలయం సందర్శన

ప్రజాశక్తి-కడియం

కడియపులంక సర్ ఆర్థర్ కాటన్ నర్సరీ ఫార్మర్స్ అసోసియేషన్ కార్యాలయాన్ని నేషనల్ హార్టికల్చర్ కమిషనర్ ప్రభాత్ కుమార్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయనకు నర్సరీ అసోసియేషన్ అధ్యక్షులు మల్లు పోలరాజు, పాలక వర్గ సభ్యులు మొక్కను అందజేసి ఘనంగా సత్కరించారు. కడియం నర్సరీ రైతులుఎదుర్కొంటున్న సమస్యలపై వినతిపత్రం అందజేశారు. కేంద్ర ప్రభుత్వ రాయితీపై నర్సరీ ఉపకరణాలు అందించాలని కోరారు. నర్సరీ రైతులకు మట్టికి బదులుగా మీడియా తయారు చేసి మేలైన పద్ధతుల్లో నర్సరీలు సాగు చేసే విధంగా ప్రభుత్వం ద్వారా శాస్త్రవేత్తలు మార్గదర్శకాలు చూపాలని కోరారు. పోలీహౌస్‌లు, షేడ్ నెట్లు కేంద్ర ప్రభుత్వం రాయితీతో ఇప్పించాలని కోరారు. డివిఎస్.రాజు, జిల్లా ఉద్యాన అధికారి బి.సుజాత కుమారి, పీడీ ఎపిఎంఐపి ఎ.దుర్గేశ్, హార్టికల్చర్ ఆఫీసర్ సుధీర్ కుమార్, అసోసియేషన్ ఉపా ధ్యక్షుడు పెనుమాక కొండబాబు, కార్యదర్శి గాద నాగేశ్వరరావు, డైరెక్టర్లు గట్టా కృష్ణ భగవాన్, తాడాల బాలమురళీ కృష్ణ , జంగా సుబ్బారావు, గాజుల రత్తయ్య, పిల్లా శ్రీనివాస్, కొండేపూడి నాగు, తాడాల నాగేశ్వరావు, వడ్లమూరి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

కమిషనర్ కు వినతిపత్రం అందజేస్తున్న పాలకవర్గం

అన్నవరప్పాడులో సిద్ధం చేసిన బరి

పందేల కోసం బరులు సిద్ధం

ప్రజాశక్తి-పెరవలి

గ్రామాల్లో కోడి పందేలు, గుండాట పేకాట వంటి జూదాల కోసం బరుల నిమిత్తం భూమి ఇచ్చిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తమశీల్దారు డి.అచ్యుత కుమారి హెచ్చరించారు. శనివారం జాతీయ రహదారి అన్నవరప్పాడు సెంటర్ ప్రక్కన ట్రాక్టర్‌తో చేను చదును చేసి కోడి పందేల నిర్వాహకులు టెంట్ ఏర్పాటు చేశారు.

అనుమతుల్లేని వైద్యంపై చర్యలు

ప్రజాశక్తి-తాళ్లపూడి

అనుమతులు లేకుండా ఆసుపత్రులు పెట్టడమే కాక ఏ అర్హతా బలేని సిబ్బందితో నడుస్తున్న ఆసుపత్రులపై కఠిన చర్యలు తీసుకుంటామని డిప్యూటీ డిఎం, హెచ్ఒ జె.సంధ్య అన్నారు. శనివారం ఆమె తాళ్లపూడి మండలంలోని పలు ఆసుపత్రులను తనిఖీ చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. ముఖ్యంగా లింగ నిర్ధారణ పరీక్షలు చేయడంపై ఆంక్షలు ఉన్నాయని వీటిని తనిఖీ చేస్తున్నామని తెలిపారు. నిర్ధారణ బయట పెట్టడం నిషేధమని అన్నారు. కొన్ని ఆసుపత్రుల్లో లోపాలు గుర్తించామని, వాటిని నిర్మూలించాలని సూచనలు చేశారు.

కార్టూ'నిజం'

ఘనంగా సంక్రాంతి సంబరాలు

సంక్రాంతి ఉత్సవాలను శనివారం పలు చోట్ల ఘనంగా నిర్వహించారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

రాజమహేంద్రవరం స్థానిక దానవాయిపేటలోని విజన్ మెడికల్ అండ్ ఐఐటి అకాడమీ ఆధ్వర్యాన సంక్రాంతి సంబరాలు వైభవంగా నిర్వహించారు. అకాడమీ ఫౌండర్ అండ్ డైరెక్టర్ యాగా గోవిందరాజు అధ్యక్షతన సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు, స్టాఫ్ పాల్గొని వివిధ పోటీల్లో ఉత్సాహంగా గడిపారు, భోగి మంటలు వెలిగించి, ఆట పాటలతో ఆనందంగా గడిపారు. అనంతరం డైరెక్టర్ గోవిందరాజు మాట్లాడారు. విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించి, డైరెక్టర్ యాగా గోవిందరాజు బహుమతులు అందజేశారు.

చాగల్లు సంక్రాంతి సంబరాలను శ్రీరాజరాజేశ్వరి విద్యాలయంలో ఘనంగా నిర్వహించారు. విద్యాలయ కరెస్పాండెంట్ వివి.రామారావు మాట్లాడుతూ తెలుగు సంస్కతీ సంప్రదాయాలను భవిష్యత్ తరాలను తెలియజేయడమే సంబరాల ఉద్దేశం అన్నారు.



నిడదవోలులో రోటరీ క్లబ్ ఆధ్వర్యాన..

కడియం మినర్వా విద్యా సంస్థల్లో..

మార్కొండపాడులో 91, 93, 94 అంగన్‌వాడీ కేంద్రాల వద్ద సంక్రాంతి సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్ జ్యోత్న్న మాట్లాడారు. తెలుగు సంప్రదాయ పండుగలను సంక్రాంతి సంబరాలు ఎంతో ప్రత్యేకమైన వని ఆమె అన్నారు. అంగన్వాడీ టీచర్లు రమాదేవి, పుష్పరాజ్యం, హెల్పర్స్ వెంకటలక్ష్మి, సుజాత పాల్గొన్నారు.

తాళ్లపూడి చిన్నతనం నుండి ప్రతి ఒక్కరికీ సంస్కృతీ సంప్రదాయాలను తెలియజేసేందుకు సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్నామని కరిబండి విద్యాసంస్థల డైరెక్టర్ కె.త్రినాథ స్వామి తెలిపారు. విద్యాసంస్థల ప్రాంగణంలో శనివారం సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ సంబరాల్లో భాగంగా ఇంటర్ డిగ్రీ విద్యార్థులకు ముగ్గులు, క్రికెట్, వాలీబాల్, కబడ్డీ పోటీలు నిర్వహించామని తెలిపారు. ఈ సంబరాల్లో ప్రిన్సిపల్ మురళి, అధ్యాపకులు డి.మాధవరావు, సత్యనారాయణ, పాపారావు, రాజేష్, గీత, అమరేంద్ర, సాయి పాల్గొన్నారు.

నిడదవోలు రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ కొండేపాటి రామకృష్ణ, క్లబ్ ప్రెసిడెంట్ ఎలక్ట్ పైడి సురేష్, క్లబ్ ప్రెసిడెంట్ కంటమని గోపాలకృష్ణ, స్ప్రింగ్ బోర్డ్ ఇంటర్నేషనల్ స్కూల్ ఆధ్వర్యంలో శనివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముగ్గుల పోటీ తరువాత స్ప్రింగ్ బోర్డ్ స్కూల్ విద్యార్థులచే సంక్రాంతి పాటలకు నృత్యాలు చేశారు. మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ విజేతలకు బహుమతులు అందజేశారు. బండి గోపాలకృష్ణ, నీరుకొండ సుబ్రహ్మణ్యం, ప్రసాద్, మాచర్ల మధుసూదనరావు, బొల్ల శ్రీనివాస్ గౌడ్, సత్యనారాయణ, పొన్నా సుబ్రహ్మణ్యం, వార్డు కౌన్సిలర్ శిరీష పాల్గొన్నారు.

కడియం మినర్వా విద్యాసంస్థల ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తొలుత భోగిపళ్ల వేడుక నిర్వహించారు. విద్యార్థులు సంక్రాంతి లక్ష్మి, ధాన్య లక్ష్మి, రైతు, గంగిరెద్దు, హరిదాసు, కొమ్మ దాసరి, పిట్టలదొర, సోదెమ్మ, బుడబుక్కల వాళ్ళు, వివిధ దేవతా మూర్తుల వేషధారణలలో కనువిందు చేసారు. కరస్పాండెంట్ సిహెచ్.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచీ సంస్కతి పంప్రదాయాలు మీద అవగాహన కల్పించేందుకు ఏటా ఈ సంబరాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

రాజమహేంద్రవరంలో విజన్ ఆధ్వర్యాన సంక్రాంతి సంబరాలు

కార్మికులకు యూనిఫారం పంపిణీ

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

కాల్దారి, చివటం, తాడిపర్రు, పాలంగి తదితర గ్రామాల్లో పంచాయతీ పారిశుధ్య కార్మికులకు శనివారం యూనిఫారం దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చివటం సర్పంచ్ ఈడుపుగంటి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతినిత్యం గ్రామాన్ని శుభ్రపరుస్తూ, ఇంటింటికీ తిరిగి చెత్త సేకరించే పారిశుధ్య కార్మికులు, సంక్రాంతి పర్వదినాన కొత్త వారికి నూతన దుస్తులను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు కరుటూరి నరేంద్రబాబు, చీపుళ్ల కుమారి, బొక్కా శ్రీనివాస్, ఈర్పిన సత్యనారాయణ, కార్యదర్శులు వి.శ్రీనివాసరావు, ఎండి హసన్ జానీ, ముసలయ్య, జివివి.సత్యనారాయణ పాల్గొన్నారు.

పోలవరానికి రూ.లక్ష కోట్లు కేటాయించాలి

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

పోలవరం ప్రాజెక్టు పనులపై సమీక్ష నిర్వహిస్తున్న పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ నిర్వాసితుల సమస్యలపై కూడా సమీక్ష నిర్వహించాలని, ప్రాజెక్టు నిర్మాణానికి రూ.లక్ష కోట్లు కేటాయించాలని ఆదివాసీ మహాసభ న్యాయ సలహాదారు అయినాపురపు సూర్యనారాయణ డిమాండ్ చేశారు. రాజమహేంద్రవరంలో స్టాండింగ్ కమిటీ ప్రతినిధులను కలిసి శనివారం ఆయన వినతిపత్రం అందచేసారు. అనంతరం ప్రెస్‌క్లబ్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. నిర్వాసితుల సమస్యలపై కూడా సమగ్ర చర్చ జరిపి సమీక్షించాలని ఆదివాసీ మహాసభ విజ్ఞప్తి చేస్తోందన్నారు. భూసేకరణతో పాటు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కూడా 2014 జనవరి 1 నుంచి అమల్లోకి వచ్చిన కొత్త భూసేకరణ చట్ట ప్రకారం చేపట్టాలని కోరారు. మొత్తం నిర్వాసిత గ్రామాలందరికీ పరిహారం చెల్లించిన తరువాత మాత్రమే ఖాళీ చేయించి ప్రాజెక్టు పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. హైకోర్టు ఆదేశాల మేరకు 276 ముంపు గ్రామాల ప్రజలకు పరిహారం చెల్లించాకే ఆర్ అండ్ కాలనీలకు తరలించాలన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా ఎస్‌సి, ఎస్‌టిలకు రూ.11 లక్షల 66 వేలు, గిరిజనేతరులకు రూ.10 లక్షల 75 వేలు లెక్కకట్టి చెల్లించాలన్నారు. గిరిజనులకు రూ.13 లక్షల 60 వేలు చట్ట ప్రకారం చెల్లించాల్సి ఉండగా కొన్ని రోజులుగా వారి ఖాతాల్లో సగం మాత్రమే రూ.6 లక్షల 86 వేలు జమ చేస్తున్నారని, మిగిలిన సగం ఎప్పుడు చెల్లిస్తారో నిర్వాసితులకు చెప్పకపోవడం దారుణమన్నారు. కాగ్ నివేదిక పేర్కొన్న విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య పోలవరం ప్రాజెక్టు విషయమై అవగాహన ఒప్పందం లేదన్నారు. ఈ సమావేశంలో గడుతూరి చిన్నారావు, అరగంటి వీరభద్రారెడ్డి, కెచ్చెల రెడ్డి, జక్కుల పాండవులు, మద్దిపాటి సతీష్, పోశమ్మ, ప్రేమగిరి వెంకటేశ్వరరావు, పూనెం విష్ణు, మిడియం వెంకటేష్, ముచ్చిక రంజిత్‌కుమార్, చెదల నాగిరెడ్డి, కుంజం వెంకట రమణ, అన్నిక బాపనమ్మ, తెల్లం శేఖర్, యలగడ నాగేశ్వరరావు, రాయుడు ప్రసన్న, కె.నాగమణి. ఆర్.ప్రవీణ పాల్గొన్నారు.

మద్యం వ్యాపారులను రాజకీయాల్లోకి లాగొద్దు

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం ప్రతినిధి

మద్యం వ్యాపారులన రాజకీయాల్లో లాగొద్దని జిల్లా వైన్స్ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు దేవరపల్లి కృష్ణ, నగర అధ్యక్షుడు కొత్తపల్లి బాలు మాట్లాడారు. మూడు నెలల కాలంగా రూ.15 నుంచి రూ.20 లక్షల మేర నష్టం వచ్చిందని, పరిస్థితి ఇలాగే కొనసాగితే తాము దుకాణాలు బంద్ చేయడానికి కూడా సిద్ధమని స్పష్టం చేశారు. మద్యం వ్యాపారంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలతోనూ స్నేహ సంబంధాలు ఉంటాయని, దయచేసి తమను రాజకీయాల్లోకి లాగవద్దని విజ్ఞప్తి చేసారు. తాము ఎవరికీ డబ్బులు ఇవ్వడం లేదని, ఇచ్చే పరిస్థితుల్లో కూడా తాము లేమని వెల్లడించారు. అధికార పార్టీ ఎంఎల్‌ఎలకు కమీషన్లు ఇస్తున్నామంటూ మాజీ ఎంపీ ఆరోపించడం అర్థరహితమని కొట్టిపారేశారు. అసలే నష్టాల్లో ఉంటే కమీషన్లు ఎలా ఇస్తామని ప్రశ్నించారు. తాము 30 ఏళ్లుగా లిక్కర్ వ్యాపారంలో ఉన్నామని, ఎవరు అధికారంలో ఉంటె వారి దగ్గరకు వెళ్లి తమ గోడు చెప్పుకోవడం సహజమని తెలిపారు. నష్టాల గురించి చెప్పడంతో 14.5 శాతం మార్జిన్ ఇస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని, ఇంకా జిఒ రాలేదని వారు పేర్కొన్నారు. జిఒ వస్తే లాభాలు లేకున్నా నష్టపోకుండా ఉంటామని వారు చెప్పారు. ఒకవేళ జిఒ రాకపోతే తమ వ్యాపారాలు గత్యంతరం లేక మూసెయ్యాల్సిందేనని వారు ఆవేదన చెందారు. ఈ సమావేశంలో మేకా రమేష్, గంటా స్వరూప్, ఆకుల శ్యామ్, పి.రామకృష్ణ, బుజ్జి పాల్గొన్నారు.

మినీ గోకులం షెడ్లు ప్రారంభం

ప్రజాశక్తి-తాళ్లపూడి

రైతుల అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా కర్షకులను పూర్తిస్థాయిలో ఆదుకునే విధంగా ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం పని చేస్తుందని కొవ్వూరు ఎంఎల్‌ఎ ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలోని ప్రక్కిలంక, పెద్దేవంలో నిర్మించిన మినీ గోకులం షెడ్లను శనివారం ఎంఎల్‌ఎ ప్రారంభించారు. ఈ సందర్భంగా ముప్పిడి మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని అభివృద్ధిని పూర్తిగా పట్టించుకోలేదని విమర్శించారు. ఈ మినీ గోకులం షెడ్లు అందరూ రైతులకు ఎంతో ఉపయోగపడతాయని ఆయన అన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో టిడిపి మండల అధ్యక్షుడు నామన పరమేశ్వరరావు, ఎంపిపి జొన్నకూటి పోసిరాజు, కూటమి నాయకులు ఎం.మల్లిబాబు, ఎన్.హనుమంత రావు, కె.కోట్నీస్, ఐ.రామకృష్ణ, ఎన్.చిన్నబ్బు, కాశి, గంగాధరం, ఎంపిడిఒ రమణ, డిటి భారతి, ఎన్‌ఆర్‌జిఎస్ ఎపిఒ రమాదేవి, పేద్దేవం కార్యదర్శి సాంబమూర్తి తదితరులు ఉన్నారు.

బాధితులకు సిఎంఆర్‌ఎఫ్‌ఎం చెక్కుల అందజేత

ప్రజాశక్తి - సీతానగరం

పలువురు బాధితులకు వైద్య సాయం కోసం సిఎం సహాయ నిధి నుంచి మంజూరైన సిఎంఆర్‌ఎఫ్‌ఎం చెక్కులను ఎంఎల్‌ఎ బత్తుల బలరామకృష్ణ సతీమణి వెంకట లక్ష్మి శనివారం అందజేశారు. ఇనుగంటివారి పేటకు చెందిన మునుపాటి కాశీ విశ్వనాథంకు రూ.22000, దార్ల దుర్గామణికి రూ.20,000 చెక్కు అందజేశారు. బొబ్బిల్లంక గ్రామానికి చెందిన కాకర్ల ఝాన్సీ రాణికి రూ.51612 చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా బత్తుల వెంకటలక్ష్మి మాట్లాడుతూ దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చంద్రబాబు రాష్ట్రంలోని పేదల వైద్యానికి అయ్యే ఖర్చులో అత్యధిక భాగాన్ని అందచేస్తున్నారని చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యాన్ని అందచేయడమే కాక అత్యవసర పరిస్థితుల్లో వైద్య చికిత్సలు చేయించుకున్న వారికి వైద్య ఖర్చులను తిరిగి అందచేస్తున్నారని తెలిపారు. వైద్య ఖర్చులకు అయ్యే వ్యయం పేదలకు భారం కాకూడదనేది తమ ప్రభుత్వ ఉద్దేశమని అన్నారు.

బాధితులకు చెక్కులను అందజేస్తున్న బత్తుల వెంకట లక్ష్మి

నేరాలు ఘోరాలు

భార్యను గాయపరిచిన భర్త అరెస్టు

ప్రజాశక్తి - గొల్లప్రోలు

భార్యను గాయపర్చిన భర్తను పోలీసులు అరెస్టు చేశారు. ఎస్ఐ ఎన్.రామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని తాటిపర్తి గ్రామానికి చెందిన దానం నాగబాబు ఇటీవల పిల్లలు పుట్టడం లేదనే నెపంతో తన భార్య శేషరత్నం పట్ల ఉన్మాదిలా మారి తీవ్రంగా గాయపర్చాడు. ఈ సంఘటనపై ఆమె కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసుపై శనివారం తాటిపర్తిలో ఉన్న నాగబాబును అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చగా న్యాయమూర్తి రిమాండ్ విధించారని ఎస్ఐ తెలిపారు.

16 కోడి కత్తుల స్వాధీనం

ప్రజాశక్తి - పెద్దాపురం

కోడిపందేలకు ఉపయోగించే 16 కోడి కత్తులను స్వాధీనం చేసుకున్నామని ఎస్ఐ వి.మౌనిక అన్నారు. శనివారం ఆమె మీడియాతో మాట్లాడుతూ కోడిపందేలకు సంబంధించి 55 మంది పాత నేరస్తులను బైండోవర్ చేసి తహశీల్దార్ సిహెచ్ వెంకటలక్ష్మి కోర్టులో హాజరు పరచినట్లు చెప్పారు. గతంలో కోడిపందాలు నిర్వహించిన గ్రామాలు, ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామన్నారు. పండుగ పర్వదినాలను కోడి పందాలు, జూదాలకు తావు లేకుండా ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలన్నారు.

మైనర్లు, తల్లిదండ్రులకు కౌన్సెలింగ్

ప్రజాశక్తి - పిఠాపురం

ద్విచక్ర వాహనాలు నడుపుతున్న మైనర్లను సిఐ జి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి అడ్డుకున్నారు. శనివారం పిఠాపురం టౌన్‌లో వాహనాలను తనిఖీ చేసి డ్రంక్ అండ్ డ్రైవ్, త్రిబుల్ రైడ్, రష్ డ్రైవింగ్, పత్రాలు లేని వాహనాల్ని తనిఖీ చేసి సీజ్ చేశారు. పోలీసులు తనిఖీలు నిర్వహిస్తున్న క్రమంలో... కొంతమంది మైనర్ బాలురు వాహన చోదకులుగా మారి ద్విచక్ర వాహనాలు నడుపుతున్న వారిని అడ్డుకున్నారు. వారి తండ్రి తల్లిదండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చారు. పిల్లలకు ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలు ఇవ్వరాదని, ద్విచక్ర వాహనాలు నడిపేవారు హెల్మెట్ ధరించాలన్నారు. వాహనదారులకు హెల్మెట్లు ధరించి సేఫ్ డ్రైవింగ్‌పై అవగాహన కల్పించారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

ప్రజాశక్తి - చాగల్లు

చాగల్లు రైల్వే స్టేషన్ కు సమీపంలో ఉన్న డ్రెయినేజీ వద్ద జమాల్పూర్ జంక్షన్ నుంచి సికింద్రాబాద్ వెళ్ళుచున్న ట్రైన్ నుంచి సుమారు 60 నుంచి 65 సంవత్సరాల వయసు గల ఒక గుర్తి తెలియని వ్యక్తి పడిపోయి మృతి చెందాడు. రైల్వే స్టేషన్ అధికారులు ఇచ్చిన సమాచారంతో ఎస్ఐ కె.నరేంద్ర కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు తెలిపారు.

శ్రీదేవికి నివాళులర్పిస్తున్న చెన్నయ్యదొర

శ్రీదేవి మృతికి సంతాపం

ప్రజాశక్తి - పెద్దాపురం

మున్సిపల్ మాజీ ఛైర్‌పర్సన్ బచ్చు శ్రీదేవి మృతికి ఛాంబర్ ఆఫ్ మున్సిపల్ కౌన్సిల్ అధ్యక్షులు గొరకపూడి చెన్నయ్యదొర సంతాపం తెలిపారు. శనివారం పెద్దాపురంలోని ఆమె కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా బచ్చు శ్రీదేవి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పట్టణ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొలిశెట్టి రామ్‌కుమార్, పుప్పాల నాగగోవిందు, పెంకే పుష్పలత, అడబాల వీరభద్రరావు, ఓడిమాని శివ, దేవాడ శ్రీను రెడ్డి పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ప్రజాశక్తి - పెరవలి

కానూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1984-1985 10వ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమావేశం శనివారం స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో నిర్వహించారు. ఈ సమావేశంలో అప్పటి గురువులు ఈడుపుగంటి సుబ్బారావు, బమిడిపాటి సుబ్బారావు, బి.కృష్ణమూర్తి, పెదపూడి నారాయణరావు, ప్రస్తుత హెచ్‌ఎం చోడపనీడి రామాంజనేయులును ఘనంగా సత్కరించారు. ఇతర ప్రాంతాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడిపారు వారు విద్య అభ్యసించిన హైస్కూల్లో అసంతృప్తిగా ఆగిపోయిన ప్రహరీ గోడ నిర్మాణానికి పూర్వ విద్యార్థులు, నాయకుల సహకారంతో పూర్తి చేస్తామన్నారు.

బయోవెంచర్స్ ఫ్యాక్టరీకి నోటీసులు

ప్రజాశక్తి - తాళ్లపూడి

గత ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన జమా ఖర్చులు, ఆస్తులు అప్పులు, ఉద్యోగుల వివరాలు, వంటి 9 రకాల పరిశ్రమ సంబంధిత వివరాలను అందించాలని అన్నదేవరపేటలోని అరుణ జ్యోతి బయో వెంచర్స్ లిమిటెడ్ కంపెనీకి నోటీసులు అందించినట్టు ఎఎస్ఒ జోడాల వెంకటేశ్వరరావు తెలిపారు. కలెక్టర్ ప్రశాంతి ఆదేశాల మేరకు వెంచర్స్ లిమిటెడ్ అకౌంటెంట్ మధుకి నోటీసు అందజేసినట్టు ఎఎస్ఒ తెలిపారు. ప్రతి సంవత్సరం జిల్లాలోని కొన్ని పరిశ్రమలను ఎంపిక చేసి డేటా ఆధారంగా ఆదాయ అంచనాలు చేస్తామన్నారు.

సిఎంఆర్‌ఎఫ్‌ఎం చెక్కుల అందజేత

ప్రజాశక్తి - సీతానగరం

పలువురు బాధితులకు వైద్య సాయం కోసం సిఎం సహాయ నిధి నుంచి మంజూరైన సిఎంఆర్‌ఎఫ్‌ఎం చెక్కులను ఎంఎల్ఎ బత్తుల బలరామకృష్ణ సతీమణి వెంకట లక్ష్మి శనివారం అందజేశారు. ఇనుగంటివారి పేటకు చెందిన మునుపాటి కాశీ విశ్వనాథంకు రూ.22000, దార్ల దుర్గామణికి రూ.20,000 చెక్కు అందజేశారు. బొబ్బిల్లంక గ్రామానికి చెందిన కాకర్ల ఝాన్సీ రాణికి రూ.51612 చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా బత్తుల వెంకటలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్రంలోని పేదల వైద్యానికి అయ్యే ఖర్చులో అత్యధిక భాగాన్ని అందచేస్తున్నారని చెప్పారు.

ఉల్లాసంగా... ఉత్సాహంగా..

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

యుటిఎఫ్ స్వర్ణోత్సవ మహాసభలు భవిష్యత్తు పోరాటాలకు దిశానిర్దేశం చేశాయి. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా కేంద్రమైన కాకినాడ పట్టణంలో యుటిఎఫ్ స్వర్ణోత్సవ సభలు ఈ వారంలో నిర్వహించిన విషయం విధితమే. యుటిఎఫ్ ఏర్పడిన అనంతరం తొలి మహాసభకు జిల్లా వేదికైన విషయం విధితమే. గడిచిన 50 సంవత్సరాలుగా అనేక విజయాలను ఆ సంఘం తన ఖాతాలో నమోదు చేసుకుంది. ఉపాధ్యాయ ఉద్యమాలలో కీలక భూమిక పోషించింది. ఈ సంఘం నుంచి పిడిఎఫ్ ఎంఎల్‌సిలుగా ఎన్నికైన పలువురు ప్రతినిధులు శాసన మండలిలలో గళం వినిపించి పోరాట పటిమను కొనసాగించారు. తాజాగా జరిగిన ఉప ఎన్నికలోనూ విజయఢంఖ మోగించారు. ఈ స్వర్ణోత్సవ సభకు 26 జిల్లాల నుంచి ఉపాధ్యాయులు హాజరవటంతో ఉద్యమాల గడ్డ మరోసారి ఎరుపెక్కింది. ఈ సందర్భంగా నిర్వహించిన విద్యా సదస్సు, సాహిత్య సదస్సు, మహిళా సదస్సు చైతన్యాన్ని నింపాయి. విద్యా వ్యవస్థలో వస్తున్న పోకడలు, సాహిత్యం ఆవశ్యకత, మహిళలపై కొనసాగుతున్న వివక్ష వంటి వాటిపై వక్తలు ప్రసంగించారు. 4 రోజుల పాటు జరిగిన ఈ కార్యక్రమాల్లో యుటిఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోరాటాలను సమీక్షించుకోవటంతో పాటు సాధించిన విజయాలను మననం చేసుకున్నారు. అదే విధంగా నూతన కార్యవర్గాన్ని ఈ మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకుని 51వ వసంతంలోకి అడుగుపెట్టింది.

బరి తెగించారు

సంక్రాంతి పండుగ నేపథ్యంలో జిల్లాలోని కోడి పందేల నిర్వాహకులు బరి తెగించారు. జిల్లా వ్యాప్తంగా ఏర్పాటైన బరులు పాలనా యంత్రాంగం ప్రకటనలలోని డొల్లతనాన్ని మరోసారి దర్పణం పడుతున్నాయి. కోడి పందేలు, గుండాట వంటి జూదక్రీడల చాటున వందల కోట్లు ప్రతి ఏటా చేతులు మారుతున్న విషయం విధితమే. ఇటువంటి ఆటలను ప్రోత్సహించేది లేదంటూ న్యాయస్థానాలు ఇప్పటికే స్పష్టం చేశాయి. అయితే పాలకుల చిత్తశుద్ధి నేతి బీర చందంగా మారటంతో ప్రతిఏటా నిర్వహణ పరిపాటిగా మారింది. తాజాగా కూటమి ప్రభుత్వంలో ముఖ్యనేతల కనుసన్నలలో ఇప్పటికే యథేచ్ఛగా బరులు ఏర్పాటవుతున్నాయి. జనసేన, టిడిపిలతో పాటు బిజెపి నేతలు సైతం నిర్వాహకుల వెనుకుండి నడిపించటం విశేషం. కోడి పందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఇప్పటికే పోలీసు అధికారులు హెచ్చరించిన విషయం విధితమే. అయితే ఈ ఏడాది ఏ మేరకు కట్టడి చేస్తారో వేచి చూడాల్సి ఉంది.

ప్రయాణీకులపై ఛార్జీల భారం

సంక్రాంతి పండుగ నేపథ్యంలో ప్రయాణీకుల ఛార్జీల భారం గోరుచుట్టుపై రోకలి పోటులా మారింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆర్‌టిసి సుమారు 270 సర్వీసులు మాత్రమే కేటాయించింది. ఒక్కో సర్వీసుకు 35 టికెట్లు చొప్పున లెక్కించినా 9450 టికెట్లకు మాత్రమే ఆర్‌టిసి అవకాశం కల్పించింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సుమారు 3 లక్షల మంది జిల్లాకు వస్తారని అంచనా. అయితే పాలక ప్రభుత్వం ప్రజారవాణా వ్యవస్థ ద్వారా కనీసం 30 శాతం మందికి సైతం ప్రయాణ అవసరాలు తీర్చలేని దుస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో ప్రయివేట్ బస్సులు, కార్లను ప్రయాణీకులు ఆశ్రయిస్తున్నారు. పండుగు నేపథ్యంలో

పెరిగిన రద్దీ దృష్ట్యా ప్రయివేట్ ఆపరేటర్లు ఇష్టారాజ్యంగా పెంచిన ఛార్జీల మోత జేబులకు చిల్లుపెడుతోంది. అధిక ఛార్జీల వసూళ్లపై చర్యలు తీసుకుంటామంటూ రవాణా శాఖ అధికారులు చేస్తున్న ప్రకటనలు ఆచరణకు నోచుకోవటం లేదు. దీంతో యథేచ్ఛగా వసూలు జరుగుతోంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ప్రత్యేక దృ ష్టి సారించి పండుగ తర్వాత అయినా ఛార్జీల నియంత్రణకు చర్యలు చేపట్టాలని ప్రయాణీకులు కోరుతున్నారు.

పేపరు మిల్లు ఉద్యమంలో మరో మైలు రాయి

ఎపి పేపరు మిల్లు కార్మికోద్యమం మరో మైలు రాయిని దాటింది. వేతన ఒప్పందం కోసం కార్మిక సంఘాలు ప్రకటించిన సమ్మె నేపథ్యంలో పేపరు మిల్లు యాజమాన్యం లాకౌట్ ప్రకటించటంతో ఒక్కసారిగా వాతావరణం వేడెక్కింది. దీంతో కార్మికులు చేపట్టిన నిరసనలు మిన్నంటాయి. దీంతో అధికార యంత్రాంగం ఒత్తిడి తేవటంతో యాజమాన్యం దిగొచ్చింది. కార్మిక సంఘాలతో చర్చలు జరిపింది. 24 గంటలలోనే తమ లాకౌట్‌ను ఎత్తివేస్తున్నట్లు ప్రకటించింది. దీంతో కార్మికులు యథావిధిగా ఈ వారంలో విధులకు హాజరయ్యారు. అయితే యాజమాన్యం కార్మికులకు ఇచ్చిన హామీలను చిత్తశుద్ధితో అమలు చేసేవిధంగా పాలనా యంత్రాంగం ప్రత్యేక చొరవ చూపించాల్సి ఉంది.

ఉపాధి పథకంపై సామాజిక తనిఖీలు

ప్రజాశక్తి - జగ్గంపేట, ప్రత్తిపాడు

డ్వామా పీడీకి వినతిపత్రం ఇస్తున్న ప్రజాప్రతినిధులు

స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం ఉపాధి హామీ పథకంపై సామాజిక తనిఖీ నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు అడపా వెంకటలక్ష్మి పాల్గొని తనిఖీ నిర్వహించారు. ఉపాధి హామి పథకం ద్వారా 2023-24 ఆర్థిక సంవత్సరంలో జరిగిన 763 పనులపై ఆరా తీశారు. మండల వ్యాప్తంగా వేతన రూపంలో రూ.8,05,18,420, మెటీరియల్ రూపంలో రూ.2,73,30,047 ఖర్చు కాగా వాటిలో జరిగిన అవకతకలను వారు గుర్తించినట్లు వివరించారు. దీంతో సిబ్బందికి రూ.32 వేలు జరిమానా రూపంలోను, రూ.5,83,050లు రికవరీ రూపంలో విధించారు. వాటిలో కాత్రావులపల్లి గ్రామ పంచాయితీ నుంచి రూ.1,66,312, నరేంద్రపట్నం గ్రామ పంచాయితీ నుంచి గతంలో విధుల నుంచి తొలగించిన ఫీల్డ్ అసిస్టెంట్‌కు రూ.60,875 రికవరీ చేయాలని ఆదేశించారు. అలాగే కాత్రావులపల్లి ఫీల్డ్ అసిస్టెంట్ జి.సత్యరాజును సస్పెండ్ చేసినట్లు చెప్పారు. ఈ సమావేశంలో సహాయ పథక సంచాలకులు ప్రత్తిపాడు క్లస్టర్ ఎం.భానుప్రకాష్, ఎంపిడిఒ ఎవిఎస్.చంద్రశేఖర్, ఎస్ఆర్‌పి టి.నందిని, ఎపిఒ కృష్ణంరాజు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే ప్రత్తిపాడు మండల పరిషత్ కార్యాలయం వద్ద ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ జరిగింది. ఈ సమావేశంలో డ్వామా పీడీ అడపా వెంకటలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇ.గోకవరం, లంపకలోవ, శరభవరం, పాండవులపాలెం గ్రామాల్లో జరిగిన ఉపాధి హామీ పనులపై సమీక్షించారు. ఆయా గ్రామాల్లో జరిగిన పనులపై విచారణ చేయాలని, అవినీతికి పాల్పడిన ఫీల్డ్ అసిస్టెంట్లను సస్పెండ్ చేయాలని సర్పంచ్‌లు అమరాది వెంకట్రావు, పంది మణికుమారి, దొరబాబు, పాండవులపాలెంకి చెందిన పలువురు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా డ్వామా పీడీ అడపా వెంకటలక్ష్మి మాట్లాడుతూ మండలంలో జరిగిన పనులపై సమగ్ర విచారణ జరిపి అవినీతి జరిగిన ఫీల్డ్ అసిస్టెంట్ ల పై చర్యలు తీసుకుంటామన్నారు. రూ.2,84,000 రికవరీ చేయాలని ఆదేశించారు. ఉపాధి సిబ్బందికి రూ.15 వేలు జరిమానా విధించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ కుమార్‌బాబు, ఎపిఒలు నాయుడు, కుమార్ స్వామి, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు

ఘనంగా ఆదిత్య కలర్స్-2025 యువజనోత్సవాలు

ప్రజాశక్తి - గండేపల్లి

కార్యక్రమంలో పాల్గొన్న శేషారెడ్డి, కలెక్టర్ షాన్‌మోహన్, ఇతరులు

మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీలో నిర్వహిస్తున్న యువజనోత్సవాలు మూడవ రోజు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో కలెక్టర్ షాన్‌మోహన్ సాగిలి, ఎస్‌పి విక్రాంత్‌పాటిల్, ఛాన్సలర్ డాక్టర్ ఎన్.శేషారెడ్డి, సినీ నటుడు కిరణ్ అబ్బవరం పాల్గొన్నారు. విద్యార్థినీ, విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. విదేశీ విద్యార్థుల నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. విద్యార్థునులు సాంప్రదాయ దుస్తుల్లో ఫ్యాషన్ షో నిర్వహించారు. లేజర్ షో అద్భుతంగా సాగింది. వివిధ విభాగాలకు నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమాన్ని నిర్వహించిన ప్రిన్సిపల్స్, డీన్‌లు, విభాగాధిపతులను ఆదిత్య ప్రో ఛాన్సలర్ డాక్టర్ ఎన్.సతీష్‌రెడ్డి అభినందించారు.

ఆహ్లాదంగా త్రివర్ణ స్కూల్ స్పోర్ట్స్ డే వేడుకలు

ప్రజాశక్తి - సామర్లకోట

విజేతలకు బహుమతులు అందజేస్తున్న అతిథులు

మండలంలోని పెద్ద బ్రహ్మదేవంలో ఉన్న త్రివర్ణ స్కూల్లో వార్షిక క్రీడా దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్కూల్ కరస్పాండెంట్ తోటకూర వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో గణిత అవధాని తోటకూర సాయి రాంకృష్ణ, ఒఎన్‌జిసి డిఎస్‌పి దాసరి దండు గంగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుతోపాటు విద్యార్థులు క్రీడలపై ఆసక్తి చూపించాలని, క్రీడా సాధనం వల్ల శారీరక మానసిక ఆరోగ్యంతో పాటు ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. క్రీడా పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు వైవిబి.ప్రసాదరావు, టిడిపి మండల అధ్యక్షులు తోటకూర శ్రీనివాస్, పాఠశాల హెచ్‌ఎం గోపికృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికులకు దుస్తుల పంపిణీ

ప్రజాశక్తి - శంఖవరం

కార్మికులకు దుస్తులు అందజేస్తున్న పంచాయతీ పాలకవర్గం

అన్నవరం పంచాయతీలో పనిచేస్తున్న పారిశుధ్య, మరియు ఇతర సిబ్బందికి సంక్రాంతి సందర్భంగా నూతన దస్తులు, సబ్బులు పంపిణీ చేశారు. శనివారం పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ఎస్.కుమార్‌రాజా, కార్యదర్శి చక్రవర్తి చేతుల మీదుగా వాటిని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బొబ్బిలి వెంకన్న, వైస్ ఎంపిపి దారా వెంకటరమణ, వార్డు సభ్యులు ఎస్.రాము, కొల్లు చిన్న తదితరులు పాల్గొన్నారు.

మరిడమ్మను దర్శించుకున్న తహశీల్దార్

ప్రజాశక్తి - పెద్దాపురం

మరిడమ్మ అమ్మవారిని శనివారం స్థానిక తహశీల్దార్ సిహెచ్.వెంకటలక్ష్మి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అసిస్టెంట్ కమిషనర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో వేద పండితులు, ఆలయ ఆశాధులు ఆలయ మర్యాదలతో సత్కరించి తీర్థప్రసాదాలను ఆమెకు అందజేశారు.

వల్లభస్వామికి రూ.1.61 లక్షల ఆదాయం

ప్రజాశక్తి - పెద్దాపురం

తిరుపతి గ్రామంలోని శృంగార వల్లభ స్వామికి శనివారం ఒకరోజు రూ.1.61 లక్షల ఆదాయం సమకూరినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి వడ్డి శ్రీనివాసరావు తెలిపారు. వివిధ దర్శనం టిక్కెట్ల ద్వారా రూ.82,960, అన్నదాన విరాళాల ద్వారా రూ.59,901, కేశఖండన ద్వారా రూ.2,320, తులాభారం ద్వారా రూ.400, లడ్డూ ప్రసాదం ద్వారా రూ.15,975 వెరసి రూ.1,61,556 ఆదాయం వచ్చిందన్నారు. యాత్రికులకు ఉదయం పులిహోర, మధ్యాహ్నం అన్నదానం నిర్వహించారు. యాత్రికులకు ఆలయ అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు, నారాయణాచార్యులు, ఆలయ సిబ్బంది, స్వచ్ఛంద సేవకులు సేవలందించారు.

సంక్రాంతి ముగ్గుల పోటీలు

ప్రజాశక్తి - కాకినాడ

విజేతలకు బహుమతులు అందిస్తున్న నిర్వాహకులు

సంక్రాంతి సందర్భంగా గాంధీనగర్ పార్కు వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు కాక పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కన్సోలేషన్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని 41 వార్డు టిడిపి ఇన్‌ఛార్జ్ జొన్నాడ వెంకటరమణ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పి.సురేష్, జనరల్ సెక్రెటరీ ఆంజనేయులు, వైస్ ప్రెసిడెంట్ కెఎంఎంఆర్.ప్రసాద్, ట్రెజరర్ వైవి.సుబ్రహ్మణ్యం, ఎల్ శ్రీధర్ పాల్గొన్నారు.

గురువులకు సత్కారం

ప్రజాశక్తి - తాళ్లరేవు

పూర్ణానంద పల్లంరాజాచార్యుల 14 వ వార్షికారాధన సందర్భంగా వారి శిష్య బృందం ఆధ్వర్యంలో వార్షికా రాధన మహోత్సవం జరిగింది. అనంతరం 60 మంది గురువులకు సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో బొడ్డు కృష్ణమూర్తి, బొడ్డు సత్యనారాయణ, అనంతపురం జిల్లా కదిరి వాస్తవ్యులు బ్రహ్మానంద రెడ్డి, పులివెందుల వాస్తవ్యులు లోకేష్, వేగాయమ్మ పేట ఆశ్రమ పీఠాధిపతులు జగపతి పాల్గొన్నారు. అనంతరం అన్నదానం నిర్వహించారు.

గేదెల రాజు చిత్ర యూనిట్ సందడి

ప్రజాశక్తి - కాకినాడ

స్థానిక విద్యుత్ నగర్‌లోని ఐడియల్ డిగ్రీ కళాశాలలో జరిగిన నేషనల్ యూత్ డే వేడుకల్లో గేదెల రాజు చిత్ర యూనిట్ సందడి చేసింది. కాకినాడకి చెందిన చైతన్య మోటూరి ఈ చిత్రానికి దర్శకత్వం వహించగా, రవిఆనంద్ చిన్నిబిల్లి, రామచంద్రం పుణ్యమంతుల ప్రధాన పాత్రలో నటించారు. ప్రముఖ సింగర్ రఘు కుంచే సమర్పణలో వస్తున్న ఈ చిత్రంలో ఆయనే టైటిల్ పాత్రలో నటించి, సంగీత దర్శకత్వం వహించారు. దర్శక నిర్మాతలు, నటులు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.కాలేజీ మేనేజింగ్ డైరెక్టర్ వాసు మాట్లాడుతూ చిత్రం విజయం సాధించాలని కోరుకుంటున్నామని తెలిపారు. చిత్రంలోని రాజో గేదెల రాజా పాటకు విద్యార్థులు హుషారుగా డాన్స్ చేశారు.

'చంద్రబాబు ప్రచారానికే పరిమితం'

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

హామీలను అమలు చేయకుండా సిఎం చంద్రబాబు ప్రచారానికి పరిమితం అవుతున్నారని వైసిపి నియోజకవర్గ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు విమర్శించారు. కిర్లంపూడిలోని ముద్రగడ నివాసంలో ఏలేశ్వరం మండలం వైసిపికి చెందిన ఎస్‌సి నాయకులు మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం, ముద్రగడ గిరిబాబులను శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గిరిబాబు మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో కూడా కూటమి ప్రభుత్వం ప్రజలను నిరుత్సాహానికి గురి చేసిందన్నారు. పెన్షన్లు, కొత్త రేషన్ కార్డులను కూడా ఇవ్వలేదని విమర్శించారు. రైతు భరోసా కూడా ఇవ్వలేదన్నారు. రైతుల ఇబ్బందులను పట్టించుకోకుండా వారిని మోసం చేస్తున్నారని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

బాధితునికి నగదును సాయాన్ని అందిస్తున్న ముదునూరి

కష్టాల్లో ఉన్న వారిని ఆదుకుంటాం

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

కష్టాల్లో ఉన్న వారిని ఆదుకోవడానికి ఎంఎంఆర్ ట్రస్ట్ ముందు ఉంటుందని ట్రస్ట్ ఛైర్మన్ ముదునూరి మురళీకృష్ణంరాజు అన్నారు. మండలంలోని ధర్మవరం గ్రామానికి చెందిన తోపాటి శ్రీనివాస్, పులి శ్రీనివాస్‌లను కాకినాడ జిజిహెచ్‌లో ఆయన శనివారం పరామర్శించారు. చికిత్స పొందుతున్న బాధితులకు ట్రస్ట్ తరపున చెరో రూ.5 వేలు సాయాన్ని అందజేశారు. నియోజకవర్గంలో ప్రమాదానికి గురైన బాధితులను ఆదుకోవడానికి ట్రస్ట్ అండగా ఉంటుదన్నారు. ఈ కార్యక్రమంలో కోలా తాతబాబు, బొల్లు నాగేశ్వరరావు, జువ్వల దొరబాబు పాల్గొన్నారు.

యానాం వార్తలు

నివాళులర్పిస్తున్న పరిపాలనాధికారి మునిస్వామి

లాల్ బహదూర్ శాస్త్రికి ఘన నివాళి

ప్రజాశక్తి - యానాం

సమాచార శాఖ ఆధ్వర్యంలో లాల్ బహదూర్ శాస్త్రి వర్ధంతిని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాంతీయ పరిపాలనాధికారి మునిస్వామి స్థానిక ఫెర్రీ రోడ్‌లో గల లాల్ బహదూర్ శాస్త్రి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కండవల్లి రామకృష్ణ, ఎస్‌పి రాజశేఖరన్, సిఐ షణ్ముగం, ఎస్ఐలు మురుగానందం, నూకరాజు, ఉపాధ్యాయుడు రామలక్ష్మణుడు, ప్రసాద్ పాల్గొన్నారు.

విద్యార్థికి దంత పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యురాలు

ఉచిత దంత వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - యానాం

యానాం రాజీవ్ గాంధీ ప్రభుత్వ ఇంగ్లీషు మీడియం ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు శనివారం ఉచితంగా దంత వైద్య పరీక్షలు నిర్వహించారు. స్థానిక విఆర్ డెంటల్ కేర్ వైద్యుడు ఎం.దురా ప్రవీణ్ ఆధ్వర్యంలో వైద్యురాలు డాక్టర్ చంద్రకీర్తి, డాక్టర్ వి.రేష్మ విద్యార్థులకు దంతవైద్య పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా దంతాల ఆరోగ్యంపై వైద్యులు అవగాహన కల్పించారు. బ్రష్ చేసే విధానం గురించి వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బ్రెష్, పేస్ట్, టంగ్ క్లినర్ కిట్‌లనుఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం కమిడి ప్రభాకర్, చింతా రామచంద్రరావు, సిబ్బంది పాల్గొన్నారు.

కరపలో అన్నదానం

ప్రజాశక్తి - కరప

స్థానిక మెరక వీధి రామాలయం వద్ద 7 శ్రీ రామ నామ సప్తాహ మహోత్సవం ముగింపు సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవు జమిందార్, దేవు వీరబాబు, మాజీ సర్పంచ్ పోలిశెట్టి తాతీలు, నక్కా సత్తిబాబు, నక్కా శ్రీనివాస్, నక్కా సాంబయ్య, ప్రజలు పాల్గొన్నారు

కార్మికులకు చీరల పంపిణీ

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి చెందిన సానిటరీ మహిళా కార్మికులకు మన పెద్దాపురం ఫేస్‌బుక్ గ్రూపు సభ్యులు చీరలు, స్వీట్ బాక్స్‌లు పంపిణీ చేశారు. శనివారం స్థానిక ఆసుపత్రిలో గ్రూపు అడ్మిన్ పెద్దిరెడ్డి నరేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గ్రూపు సభ్యులు నవీన్ నాని, వడ్డి సత్యనారాయణ, నెల్లూరి హర్ష, భుజంగరావు, రాజేష్ కుమార్, రత్నం, జయశ్రీ, లక్ష్మి పాల్గొన్నారు.

IN THE HON'BLE COURT OF THE
II ADDL. JUNIOR CIVIL JUDGE
AT VIZIANAGARAM
O.S.713/2022

Between:
Sri Putla Ganga Bhavan Rao and 2 others ...Plaintiffs
And:
Sri Mulaguri Raghavendra Prasad and 3 others ...Defendants

SUMMONS

To,
D-2: Smt. Beri Srinivasa Veera Rama Prasad Rao,
W/o. late Venkata Ratnam,
R/at Vulapalli Village,
Bikkavolu Mandal,
East Godavari District.
D-3: Sri Tetala Surendra Reddy,
S/o. T. Muni Reddy, R/at D.No.10-23,
Bapanamma Street,
Anaparthi Village and Mandal,
East Godavari District.

Whereas the above named plaintiffs filed the above suit against both of you for grant of permanent injunction in O.S.713/2022 on the file of the Hon'ble II Addl. Junior Civil Judge at Vizianagaram and the matter stands posted to **27-01-2025** for your appearance. Take notice that in the above proceedings you are hereby directed to appear before the Hon'ble II Addl. Junior Civil Judge, Vizianagaram on **27-01-2025** at **10.30 A.M.** either in person or through an Advocate, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)
R.V.K. NAIDU,
Advocate
Visakhapatnam
Cell: 9441595993.

IN THE HON'BLE COURT OF THE
II ADDL. JUNIOR CIVIL JUDGE
AT VIZIANAGARAM
I.A.695/2022 in O.S.713/2022

Between:
Sri Putla Ganga Bhavan Rao and 2 others ...Petitioners/Plaintiffs
And:
Sri Mulaguri Raghavendra Prasad and 3 others ...Respondents/Defendants

NOTICE

To,
R-2: Smt. Beri Srinivasa Veera Rama Prasad Rao,
W/o. late Venkata Ratnam,
R/at Vulapalli Village,
Bikkavolu Mandal,
East Godavari District.
R-3: Sri Tetala Surendra Reddy,
S/o. T. Muni Reddy, R/at D.No.10-23,
Bapanamma Street,
Anaparthi Village and Mandal,
East Godavari District.

Whereas the above named petitioners filed the above I.A. against both of you for grant of temporary injunction in I.A.695/2022 in O.S.713/2022 on the file of the Hon'ble II Addl. Junior Civil Judge at Vizianagaram and the matter stands posted to **27-01-2025** for your appearance. Take notice that in the above proceedings you are hereby directed to appear before the Hon'ble II Addl. Junior Civil Judge, Vizianagaram on **27-01-2025** at **10.30 A.M.** either in person or through an Advocate, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)
R.V.K. NAIDU,
Advocate, Visakhapatnam
Cell: 9441595993.

CHANGE OF NAME

I, PARTAMSETTI KRISHNAVENI, C/o. Partamsetti Giridhar, D.No. 89-31-5, Sai Nagar, Morampudi (Rural), Satellite City, E.G.Distrct, A.P., PIN: 533107, A.P. My Daughter name is changed name from **PARTHAMSETTI TANSHIKA** (Old Name) to **PARTAMSETTI TANSHIKA** (New Name). Hence forth being called **PARTAMSETTI TANSHIKA,** D/o. Partamsetti Krishnaveni, for all purpose.

GOVERNMENT OF ANDHRA PRADESH
APEWIDC, KAKINADA DIVISION

Short Tenders invited from contractors for NIT No. 52 to 62/2024-25, Dt: 11-01-2025 in 3 Districts (Kakinada, East Godavari & Konaseema) for 11 works Est. cost of Rs. 3.76 Lakhs to Rs. 27.30 Lakhs.
Last date for receipt of short tender notice Dt: 27-01-2025 upto 4.00 PM
Note: For further details can be viewed at https://tender.eprocurement.gov.in or contact 0884-2378457.

Sd/- **EXECUTIVE ENGINEER**
APEWIDC, Kakinada

Notice to Respondents 2 to 7 by way of Substituted Service

In the Court of the Principal Senior Civil Judge, Rajahmundry
I.A. No. 230/2024 in I.P. No. 17/1989 in O.R. No. 6/1991

Between:
Mattapalli Venkata Ramayya, S/o. Surya Rao, Hindu, aged 75 years, Occupation: Nil, R/o. Majetivari Street, Rajahmundry ...*Petitioner*
AND
1) Income Tax Officer, B-Ward, No.2, Rajahmundry and Others ...*Respondents*

Notices to Respondents 2 to 7
2) Ranga Jewellery Mart, Rep. by its Prop: M.Venkata Ramayya, Hindu, 79 years, Main Road, Rajahmundry.
3) Maddi Andala Kasturi, W/o. Rangam Hindu, aged 46 years, Trade, Gundu vari Street, Rajahmundry.
4) Dachepalli Kanakavalli, W/o.Sriram, Hindu, 45 years, Trade, Challavari Street, Visakhapatnam.
5) Pulletikurti Bhaskara Rao,S/o. China Sanyasi Raju, Hindu, 45 years, Bondavari Street, Rajahmundry.
6) Dasari Nageswara Rao, S/o. China Sanyasi Raju, Hindu, 45 years, Vizianagaram.
7) Pulletikurti Veerabrahmam, S/o. Narayana Murthy, Hindu, 75 years, Trade, 4th Street, Tummalava, Rajahmundry.

పై కోర్టు వారి ఆదేశానుసారం 2 టు 7 ప్రతివాదులకు నోటీసులు కోర్టు ద్వారా, పోస్టు ద్వారా పంపినప్పటికి అమలు జరగనందున, కోర్టు వారు సబ్‌స్టిట్యూటెడ్ సర్వీస్‌గా మీకు నోటీసు ఈ పేపర్ ద్వారా ఆర్డర్ వేసినారు. కావున సదరు కేసులో మీకు ఎటువంటి అభ్యంతరములు ఉన్న పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, ప్లీడరు ద్వారా గాని పై కోర్టులో ది. 30-01-2025వ తారీఖున ఉదయం 10.30 నిIIలకు హాజరు అయ్యి వారి అభ్యంతరాలను తెలియపరచుకోని ఎడల కోర్టు వారు తీర్మానం చేయుదురు అని గ్రహించవలెను.

APPANA VENKATESWARA RAO
Advocate for Petitioner
Rajahmundry Rajahmundry
Dt: 3-1-2025 Cell: 92466 51550